విశాలాంధ్ర నంద్యాల

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 22, జూన్ 2023

కష్టజీవులకు అండ....ఎర్రజెండా

వైసీపీ నుండి సీపీఐలోకి 20 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-డోన్ : కష్టజీవులకు అండగా నిలబడేది సీపీఐ మాత్రమేనని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రామాంజనేయులు అన్నారు. నంద్యాల జిల్లా డోన్ మండలం ఎద్దు పెంట గ్రామపంచాయతీ పరిధిలోని మిద్దవల్లె గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు సీపీఐలోకి మంగళవారం రాత్రి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి ఎస్. పులి శేఖర్, సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రామాంజనేయులు మాట్లాడుతూ డోన్ తాలూకాలో కరుడుగట్టిన భూస్వామ్య,పెత్తందారుల ఆగడాలకు వ్యతిరేకంగా ఎద్దు పెంట గ్రామపంచాయతీలో ఎన్నో పోరాటాలు చేసి గ్రామీణ రైతాంగ పేదల దళితులకు విముక్తి చేసిందన్నారు. అభివృద్ధికి నోచుకోని ఈ గ్రామ పంచాయతీ లోని గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు, ఇళ్ల స్థలాలు, త్రాగునీరు,రోడ్లు సంక్షేమ కార్యక్రమాలు అమలు కోసం ఎన్నో పోరాటాలు చేసి సాధించిందన్నారు. ప్రజలు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐని అనేకమార్లు గెలిపించి ఆదరించారని గుర్తు చేశారు. మోసపు మాటలతో ఎన్నికల్లో గెలిపించడానికి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్లక్ష్యం చేయడం కేవలం అధికార పార్టీ మోచేతి కింద నీరు తాగే బానిసలు వలె ప్రజలను పాలిస్తున్నారని మండిపడ్డారు. రైతాంగ సంక్షేమ కోసం నిరంతరం పోరాటాల ద్వారా అండదండలు అందించేది సీపీఐ మాత్రమేనని రైతులకు కరువు సాయం అందించాలన్న, గిట్టుబాటు ధర రావాలన్నా, పోరాడి సాధిస్తున్నది సీపీఐ మాత్రమేనని ఆత్మ గౌరవంతో గ్రామీణ రైతులు పేదలు బ్రతకాలంటే సీపీఐతోనే సాధ్యమని తెలిపారు. సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో సీపీఐ బలమైన పోరాటాల వల్లే డోన్ ప్రాంత ప్రజలు మాత్రమే హక్కుల కోసం ప్రశ్నిస్తున్నారని, మిగతా ప్రాంతమంతా ఏ పార్టీ లోనైనా అగ్రవర్ణ ఆధిపత్యమే నడుస్తుందన్నారు. సీపీఐ రానున్న కాలంలో బలపడాలంటే పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమని నూతనంగా చేరిన కార్యకర్తలకు సీపీఐ చేసే పోరాటాలలో జరిగే గ్రామంలో జరిగే అభివృద్ధిలో కీలకపాత్ర పోషించి సీపీఐని బలోపేతం చేసి బలమైన పార్టీగా డోన్ నియోజకవర్గం లో తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. పార్టీలో చేరిన వారు పార్టీ సిద్ధాంతాలు,క్రమశిక్షణతో పదిమందికి సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు పోవాలని వారు సూచించారు.అనంతరం నూతనంగా చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.చేరిన వారిలో సొంటి ఎల్లప్ప గారి నాగార్జున, సొంటె రాజశేఖర్, సొంటె పెద్దయ్య, నిరంజి,కే.సుంకన్న,దాదు,కే.రామాంజనేయులు, అనంతమ్మ,మహేష్, గిద్ది సాహెబ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నారాయణ, గౌండ బాషా, హుస్సేన్ పీరా, రామకృష్ణ, నాగప్ప, పెద్దయ్య పాల్గొన్నారు.

వీధి కుక్కల నుండి పట్టణ ప్రజలను కాపాడండి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణ వార్డులలో వీధి కుక్కలు గుంపులు, గుంపులుగా తిరుగుతూ పట్టణ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ చిన్నపిల్లలను విచక్షణారహితంగా కరుస్తున్నాయని, వాటిని అరికట్టాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రరెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సహాయ కార్యదర్శి జి సోమన్న, ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో నందమూరి నగర్, వైయస్సార్ నగర్, నడిగడ్డ ముల్లాన్ పేట, నడిగడ్డ, హరిజనవాడ, చాంద్ బాడ, విసి కాలనీలలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా వస్తూ అటువైపు వచ్చే చిన్నపిల్లలను దారుణంగా కరవడం జరిగిందన్నారు.పిల్లల తల్లిదండ్రులు వారి బాధ చూస్తూ నరకయాతన అనుభవించారని, వాహనదారులు తమ ఇండ్లకు పోవాలంటే భయం భయంగా పోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వీధి కుక్కలను అదుపు చేయాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ నేటి నుండి వార్డులలో బండ్లు తిప్పుతున్నామని,ఎక్కడన్నా ఉంటే మాకు చెప్పండని వాటిని నియంత్రిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు హుస్సేన్ సా, సుబ్బరాయుడు, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

అవుకు ఆణిముత్యం షమీర్

విశాలాంధ్ర - అవుకు : పట్టణంలోని ఆదర్శ పాఠశాలల

చదువుతున్న షేక్ మహమ్మద్ షబీర్ పదవ తరగతి ఫలితాల లో అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకుని అవుకు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు. మంగళవారం విజయవాడలో జరిగిన జగనన్న ఆణిముత్యాలు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో షేక్ మహమ్మద్ సమీర్ ను తల్లిదండ్రులనా ప్రధానోపాధ్యాయులను సత్కరించారు. అవుకు పట్టణానికి చెందిన షేక్ మహమ్మద్ అక్తర్ పర్వీన్ ల కుమారుడు షేక్ మహమ్మద్ షమీర్ ఆదర్శ పాఠశాలలో చదివి పదవ తరగతిలో 590 మార్కులు సాధించి రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలల్లో మొదటి స్థానం సాధించాడు. జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యధిక మార్కులు సాధించిన షేక్ మహమ్మద్ షమీర్ ను నగదు పురస్కారంతోపాటు మెడల్, మెరిట్ సర్టిఫికెట్లతో సత్కరించారు. షమీర్ సాధించిన విజయానికి పట్టణ ప్రజలు, మేధావులు ప్రశంసిస్తున్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర -బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని గోరుమానుకొండ దగ్గర ఉన్న మోడల్ స్కూల్ నందు వివిధ కారణాల చేత ఖాళీ అయిన 7,8,9 తరగతుల విద్యార్థుల భర్తీకి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ జి.నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖాళీ అయిన విద్యార్థుల స్థానంలో భర్తీ చేయాలని పాఠశాల విద్యాశాఖ నుండి అదేశాలు వచ్చాయని,విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు 7,8,9, తరగతుల ప్రవేశానికి దరఖాస్తులను ఆఫ్ లైన్ లో ఈ నెల 22 వ తేదీ నుండి 26 వ తేదీన వరకు పాఠశాల పని సమయంలో సంప్రదించాలని,పరీక్ష రుసుము ఎస్సి, ఎస్టీ లకు రూ.100/-లు, బిసి, ఓసి లకు రూ .150/-చెల్లించి దరఖాస్తులు సమర్పించాలని,ప్రవేశ పరీక్ష 28 వ తేదీన ఉదయం 10 గంటల నుండి 11 వరకు ఉంటుందని,మెరిట్ ఆధారంగా పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల అడ్మిషన్లు 29 వ తేదీన పాఠశాల నోటీసు బోర్డు నందు అతికిస్తామని,నిర్ణీత గడువు ముగిసిన తర్వాత వచ్చిన దరఖాస్తులను తిరస్కరిస్తామని,విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ నాగరాజు తెలిపారు.

ప్రభుత్వ ధరలకే ఎరువులు, విత్తనాలను అమ్మాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు,

విత్తనాలు, పురుగుమందులను రైతులకు విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి కిషోర్ రెడ్డి, తహసిల్దార్ హరినాథ్ రావులు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం వారు పట్టణంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. అహెూబిలం రోడ్డులో ఉన్న న్యూ పావన లక్ష్మీనరసింహ ఏజెన్సీని తనిఖీ నిర్వహిం చి ఫర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్ నిలువలను అలాగే స్టాక్ రిజిస్టర్లను, బిల్ బుక్ లను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ ఎరువుల డీలర్లు రికార్డులు సరిగా మైంటైన్ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే రైతులకు విక్రయించాలన్నారు.ముఖ్యంగా రైతులకు తప్పకుండా బిల్లులు ఇవ్వాలన్నారు. అలా చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సచివాలయం ముట్టడించిన మహిళలు

విశాలాంధ్ర - బనగానపల్లి: మండల పరిధిలో ని పలుకురు గ్రామంలో ఒక కాలనివాసులు వారం క్రితం అతిసారవ్యాధికి గురయ్యారు. ఆ రోజు నుంచి కాలనీవాసులకు ట్రాక్టర్ ద్వారా మంచి నీరు సరపరచేస్తున్నారు. ట్రాక్టర్ ద్వారా వచ్చే నిరు గ్రామంలోని ఒక వర్గం వారికి సరఫరా చేస్తున్నారని మహిళలు ఖాళి నిలబిందలు తీసుకొని పలుకురు గ్రామ సచివాలయం ముట్టడించడం జరిగింది.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - పగిద్యాల : కౌలు రైతులకు గుర్తింపు కార్డులను తహసిల్దార్ భారతి బుధవారము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలు వేసి నష్టపోయిన కౌలు రైతులకు నష్టపరిహారంతో పాటు సబ్సిడీ విత్తనాలు, పంట రుణాలు, పొందవచ్చు అని తెలిపారు. ఆ భూమికి సంబంధించి ఒక సంవత్సరం పాటు అవకాశం ఉంటుందని మరల రెన్యువల్ చేసుకునే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని జగనన్న లే అవుట్లలో చేపట్టిన గృహ నిర్మాణాలు జులై 15 నాటికి పూర్తి చేయాలని ఎంపీడీఓ మహబూబ్ దౌలా కోరారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఇంజనీరింగ్ సహాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఎంపిడీఓ మాట్లాడుతూ జగనన్న లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణాలు జులై 15 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు.ఇంజనీరింగు సహాయకులు లబ్ధిదారులకు అవగాహన కల్పించి నిర్ణీత తేది నాటికి గృహ నిర్మాణాలు పూర్తి అయ్యేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం లో హౌసింగ్ ఏఈ షఫివుల్లా,సచివాలయాల ఇంజనీరింగు సహాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలలో పేషెంట్స్ సంఖ్యను పెంచండి

విశాలాంధ్ర - నంద్యాల : సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఇన్ పేషెంట్స్

సంఖ్యను పెంచి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఇన్ పేషెంట్స్ సంఖ్యను పెంచడంతో పాటు డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే గర్భిణుల ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్లు సంబంధిత గర్భిణీ స్త్రీల ప్రాంతాలలో పర్యటించి వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో డా. వెంకటరమణ కలెక్టర్ ఆదేశించారు. వెలుగోడు, ఆత్మకూరు పట్టణాలలో కొత్తగా నిర్మించిన ఆసుపత్రులలో విద్యుదీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిసిహెచ్ఎస్ జప్రూళ్లను కలెక్టర్ ఆదేశించారు. వైద్యాధికారులందరూ ముఖ ఆధారిత హాజరు తప్పనిసరిగా వేస్తూ పనివేలల్లో రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

విద్యార్థులు ప్రతి రంగంలోను ఎదగాలి

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణం జడ్పీ హైస్కూల్ నందు జగనన్న ఆణిముత్యాలు అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం బుధవారం

జరిగింది. ఎంఈఓ బ్రహ్మం నాయక్ , ఎంపీపీ లాలం రమేష్ , వైసీపీ నాయకులు షంషీర్ అలీ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా కానుక, అమ్మ ఒడి, నాడు నేడు పథకాలు నిర్వహిస్తూ విద్యార్థుల ను రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయిలో మట్టిలోని మాణిక్యాలు గా తయారు చేస్తున్నారని అన్నారు. అనంతరం వెలుగోడు హైస్కూల్ నందు మొదటి స్థానం,రెండో స్థానం , మూడో స్థానం పొందిన విద్యార్థుల కు నగదు , ప్రశంసా పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగోడు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం సత్యనారాయణ ,మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ పుల్లయ్య, కస్తూర్బా స్కూల్ ఎస్.ఓ దేవి, జడ్పీ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ అచ్చయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తోందని ఎంఈఓ 2 వీర ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆర్.పాంపల్లె గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు విద్యా పరిమాణాలపై తల్లిదండ్రులకు వివరించాలన్నారు. పేదల విద్యాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. నాడు నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించామన్నారు. ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా అన్ని రకాల మౌళిక సౌకర్యాలు ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రధానోపాధ్యాయుడు విజయరాజు, ఉపాధ్యాయులకు సూచించారు.

బాబు కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మరు

విశాలాంధ్ర - నంద్యాల : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అండ్ కో

గ్లోబల్ ప్రచారానికి తెరతీసి తప్పును పదే పదే వల్లిస్తూ ఒప్పుగా చేసే ప్రయత్నాలు చేస్తే ప్రజలు వారి మాటలను నమ్మరని నంద్యాల ఎమ్మెల్సీ ఇషాక్ బాష పేర్కొన్నారు. బుధవారం నంద్యాల ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇటీవల గుంటూరు వద్ద పొన్నూరు ప్రాంతంలో జరిగిన సంఘటనపై, పట్టణంలోని చౌక్ మసీద్ ఇక్రాస్కూల్ సంబంధించిన వాటిపై టీడీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఖండించారు.ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాష,జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యూనుస్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : లబ్ధిదారులు తమకు కేటాయించిన స్థలాలలో గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ భాస్కర్ నాయుడు అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ ఖాన్, తహసిల్దార్ హరినాధరావు, ఈఈ మాధవరావు, డిఈ నాగరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ లతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు గృహ నిర్మాణాలు చేసుకోవడానికి ఆర్థిక ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు సచివాలయంలో ఒక్కొక్క లబ్ధిదారునికి 20వేల రూపాయల చొప్పున అడ్వాన్స్ కింద అందజేయాలన్నారు. గృహ నిర్మాణాలను ప్రారంభించే విధంగా వారిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రమణారెడ్డి, ఈఓఆర్డి తాహిర్ హుస్సేన్, వర్క్ ఇన్స్పెక్టర్ హరి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం ఎరువులు,విత్తనాలు,పురుగు మందులను ఎంఆర్పి కంటే అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని మండల వ్యవసాయాధికారి రంగనేతాజి హెచ్చరించారు. చాగలమర్రి పట్టణంలోని 2వ రైతు భరోసా కేంద్రం లో విత్తనాల,ఎరువుల,పురుగు మందుల డీలర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు,పురుగు మందులకు,విత్తనాలకు భిల్లులు తప్పకుండా ఇవ్వాలన్నారు.సరైన పత్రాలు లేకుండా ఎరువులు,పురుగు మందులను అమ్మిన అటువంటి దుకాణాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.ప్రతి దుకాణం నందు స్టాక్ పట్టికను ఏర్పాటు చేయాలన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని ఎరువుల దుకాణాల ,పురుగుల మందుల దుకాణాల యజమానులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ అన్నారు. బుధవారం రెవెన్యూ, పోలీసు సిబ్బందితో కలిసి పట్టణంలోని బచ్చు వెంకటసుబ్బయ్య ఫెర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్స్, శ్రీనివాసులు ఏజెన్సీ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా బచ్చు వెంకటసుబ్బయ్య ఫెర్టిలైజర్ మరియు పెస్టిసైడ్స్ దుకాణం నందు అనుమతులేని పురుగుల మందుల అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగిందని వీటి విలువ సుమారుగా 59వేల రూపాయలు ఉంటుందన్నారు. ఈ తనిఖీల్లో ఆర్ఐ వెంగళరెడ్డి, ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం లు పాల్గొన్నారు.

సారూ...పింఛను ఇవ్వండి

విశాలాంధ్ర - అవుకు : వికలాంగుడైన వడ్డే వెంకటసుబ్బయ్యకు

పింఛను రావడం లేదు అని కార్యాలయాల చుట్టూ పలుమార్లు తిరిగిన కనికరించడం లేదు అని విశాలాంధ్రతో వాపోయాడు. వివరాల్లోనికి వెళితే పట్టణంలోని కోటా వీధికి చెందిన వడ్డే భక్తాంజనేయులు కుమారుడు వడ్డే వెంకటసుబ్బయ్యకు గత పది సంవత్సరాలుగా పింఛను వచ్చేదని తెలిపారు. కానీ రెండు సంవత్సరాలుగా పింఛను రావడంలేదని నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, మండల అభివృద్ధి అధికారి కార్యాలయం చుట్టూ పలుసార్లు తిరిగినా కూడా ప్రయోజనం లేకుండా పోయింది అని కన్నీటి పర్యంతమయ్యాడు. జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికైనా తన సమస్యను గుర్తించి పరిష్కరించి తనకు పింఛను వచ్చేలా చేసి తనకు న్యాయం చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

విశాలాంధ్ర - చాగలమర్రి : బడిఈడు పిల్లలు బడిలో ఉండకుండా

కూలి పనులకు పంపించడం చట్టరీత్యా నేరమని,జిల్లా లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తామని నంద్యాల జిల్లా సహాయ కార్మిక అధికారులు మురళికృష్ణ,సమీర్,విద్యావతమ్మలు తెలిపారు. చాగలమర్రి పట్టణంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్మిక శాఖ,ఐసిడిఎస్,పోలీసు శాఖల ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.పట్టణంలోని వ్యాపార సముదాయాలు,మెకానిక్ షెడ్లు,కుటీర పరిశ్రమలు తదితర ప్రదేశాలలో తనిఖీలు చేపట్టి కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు వయస్సున్న పిల్లలను పనిలో పెట్టుకుంటే యజమానులు శిక్షార్హులు అవుతారన్నారు.14 సంవత్సరాల లోపు పిల్లల తల్లి,దండ్రులు తమతమ పిల్లలను ఖచ్చితంగా బడులకు పంపాలని కోరారు. అంగన్ వాడి కార్యకర్తలు చంద్రకళ, హసీనా,వహిదా,రహమ్మత్,పోలీస్ సిబ్బంది శ్రీరామ్‌లు పాల్గొన్నారు.

వెదురు వేలం పాట

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయ ఆవరణంలో బుధవారం నిర్వహించిన వెదురు వేలం

పాటలలో 8 లక్షల పదివేల రూపాయలు వచ్చిందని డీఎఫ్ఓ వినీత్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మొదటి రకానికి 3వేల వెదుర్లు, రెండవ రకానికి నాలుగువేల 500 వెదుర్లు, మూడవ రకానికి చెందిన 27 వేల వెదురులు. మొత్తం 34వేల 500వెదురులకు వేలం నిర్వహించగా ప్రభుత్వానికి ఎనిమిది లక్షల పదివేల రూపాయలు ఆదాయం సమకూరిందని ఆయన తెలిపారు. వేలం పాటలలో రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు, ఉప రేంజ్ అధికారి మూర్తుజ , ఫారెస్ట్ సెక్షన్ అధికారులు నాగరాజు ,రానెమ్మ ,పెద్దన్న. అటవీ శాఖ సిబ్బంది కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - నంద్యాల : స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో తొమ్మిదవ అంతర్జాతీయ యోగా డే సందర్భంగా కళాశాల ఎన్సిసి దే విభాగం వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నంద్యాల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ కుమారి అర్చన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ లలితా సరస్వతి, ఎన్సిసి సిబ్బంది సుబేదార్ వినోద్ మింజ్, హవల్దార్ గంగాధర్, రమణమ్మ,రూట్, శంకర్, పెద్ద స్వామి, వెంకటేశ్వర్లు, సత్యసాయి ధ్యాన మండలి సభ్యులు సుదర్శన్, ప్రకాష్, సునీల్ గౌడ్, కృష్ణ, రమణయ్య, ఎన్సిసి క్యాడేట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

డోన్ : యోగతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సబ్ కోర్ట్ జడ్జి తంగమని అన్నారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం డోన్ పట్టణంలోని కోర్టు ఆవరణలో గీతా యోగాసనం గురూజీ రాంపుల్లయ్య ఆధ్వర్యంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, గీతా యోగసన సంఘం సభ్యులు యోగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సబ్ కోర్ట్ న్యాయమూర్తి జడ్జి తంగమని,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రాహుల్ అంబేద్కర్, ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ హనీషా లు హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల మనిషి ఆరోగ్యంగా జీవించవచ్చున్నారు.ఆర్డీవో వెంకటరెడ్డి, తహసిల్దార్ విద్యాసాగర్,పట్టణ సి ఐ శేషయ్య, మున్సిపల్ చైర్మన్ రాజేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, యోగాసన సంఘం సభ్యులు తిమ్మయ్య, శేషు ఫణి,సాయిబాబా,శ్రీరాములు పాల్గొన్నారు.

నందికొట్కూర్ : నందికొట్కూరు పట్టణంలోని స్థానిక బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల నందు బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల కరస్పాండెంట్ వి ఎన్ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ జాన్ ఎలీషా హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జాతీయ సేవా పథకం యూనిట్ 1,2 వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు యోగ ఆసనాలు ఉపయోగం గురించి తెలియజేయడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు నందికొట్కూరు పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పుల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూరు టౌన్ : యోగ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలో సుజుకి షోరూంలో యోగా కార్యక్రమాన్ని పీఈటి పుల్లయ్య నిర్వహించారు. యోగా సాధన చేయడం విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు ఆరోగ్యం, ఒత్తిడి తగ్గడం, క్రమం తప్పకుండా రోజు యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత ఉత్సాహం పెరుగుతాయి. వీటితోపాటు విద్యార్థుల అవయవాలు రక్త ప్రసరణ చాలా బాగా పనిచేస్తుందన్నారు. అందువల్ల ప్రతిరోజు ప్రతి ఒక్కరూ యోగా చేయాలని ఆత్మకూరు పీఈటి పుల్లయ్య యోగ కార్యక్రమాన్ని ఆత్మకూరు సుజుకి షోరూంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు, యోగ షోరూం అధినేత షాకీర్ పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ : అంతర్జాతీయ తొమ్మిదవ యోగా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మండలంలోని కొండపల్లి గ్రామ సమీపంలో ఊరకుంట వద్ద జిల్లా డ్వామా పిడి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో యోగాసనాలు, సూర్య నమస్కారాలు కూలీలతో వేయించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా అమృత్ సరోవర్ కింద జిల్లాలో చెరువులు, ఊరకుంటల్లో పూడికతీత పనులకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు పిడి వెల్లడించారు. యోగాతో మానసిక ప్రశాంతత, ఉల్లాసం, ఆరోగ్యం, విశ్రాంతి, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ప్రస్తుతం శారీరక శ్రమ లేకపోవడంతో రోగాల బారిన పడుతున్నామని గుర్తు చేశారు. అనంతరం కుంట ఆవరణంలో ఏపీడి సాంబశివరావు, ఏపీవో రవి ప్రకాష్, సర్పంచ్ ఇరిగెల పద్మజ, ఉపాధి సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

వెలుగోడు : శరీర, మనస్సు, ఆత్మను సమతుల్యంగా ఉంచడమే యోగ సామర్థ్యం అని వక్తలు అన్నారు. వెలుగోడు లోని జిల్లా పరిషత్ హైస్కూలు లో స్టార్ యూత్ , ఆయుష్ శాఖ మరియు లిటిల్ ఏంజిల్స్ స్కూల్ లో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకు న్నారు. ముఖ్య అతిథిగా ఎంపిపి లాలం రమేష్ ,ఎంఇఓ బ్రంహం నాయక్ ,జెడ్పిటిసి తనయుడు షంషిర్, పాఠశాల చైర్మన్ అచ్చన్న , హెచ్.ఎం సత్యనారాయణ , అయుష్ శాఖ అధికారులు , బ్రహ్మ కుమారి సమాజ్ సిబ్బంది , స్టార్ యూత్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఖాదర్ వలి , లిటిల్ స్కూల్ కరస్పాండెంట్ ఇమ్మానియేల్ విద్యార్థిని విద్యార్థులకు యోగ ఆసనాలను నేర్పించడం జరిగినది. హైస్కూలు సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మండలంలోని తంగడంచ, తత్తూరు, పారుమంచాల గ్రామాలలో ఏపీవో గౌరీ బాయ్ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు యోగాసనాలు చేయించి యోగ చేయడం వలన కలిగే ప్రయోజనాలను గురించి ఉపాధి కూలీలకు వివరించారు. ఈ సందర్భంగా ఏపీవో గౌరీ భాయి మాట్లాడుతూ ప్రతిరోజు యోగాసనం చేయడం వలన మానసిక ప్రశాంతత ఆరోగ్యం విశ్రాంతి ఏకాగ్రత పెరుగుతుందని ఆమె తెలిపారు. ఈసీ నజీర్ అహ్మద్, ఏసుదాసు, ఎంపీటీసీ ఈదన్న తత్తూరు గ్రామ సర్పంచ్ పీఎం నాగిరెడ్డి, విఏలు చిన్న, సబితా రాణి , శివకుమారి, ఇజ్రాయిల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

పగిద్యాల : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చు అని ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు. బుధవారము లక్ష్మాపురం 1, సచివాలయం నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమాలు నిర్వహించారు. తహసిల్దార్ భారతి, ఈ ఓ ఆర్ డి, నాగేంద్రయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పాల్గొన్నారు.

బనగానపల్లె: సృష్టిలో ఆరోగ్యాన్ని మించిన సంపద మరొకటి లేదని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ శివశంకర్ కుమార్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ తిరివీధి మనోహర్ లు పేర్కొన్నారు. బుధవారం నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో ఉచిత హెల్త్ క్యాంపును బ్రాంచ్ మేనేజర్ శివ శంకర్ కుమార్, తిరివీధిమనోహర్ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ మేరకు ఎల్ఐసి పాలసీదారులు ఎల్ఐసి సిబ్బంది ఏజెంట్లు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డాక్టర్ సిహెచ్ శివ శంకరుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ ఆఫీసర్ సివీ రాజు, శేషారెడ్డి, సిబ్బంది ఖాదర్ బాషా, మల్లికార్జున, సుధాకర్ ఖాశీం సత్యనారాయణ రామకృష్ణ ఏజెంట్లు మిత్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 22, జూన్ 2023

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - పత్తికొండ: అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అంగన్వాడీ హెల్పర్స్ అండ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐసిడిఎస్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపూర్ణ పోషణ కొత్త వర్షన్1.2.9 తీసివేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు పెండింగ్ లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు. రేషన్ షాపుల నుండి నేరుగా అంగన్వాడీలకు బియ్యం, పప్పు, ఆయిల్ తదితర సరుకులను ఒకేసారి సరఫరా చేయాలని, అంగన్వాడి లలో

ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, అంగన్వాడీలు శ్రీదేవి, సరస్వతి, మద్దమ్మ, లలిత పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలకు సిద్ధమవుదాం

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర - పత్తికొండ: కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికై సమరశీల పోరాటాలకు సిద్ధమవుదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని గోపాల్ ప్లాజా ఫంక్షన్ హాల్ లో రెండవ రోజు జిల్లా స్థాయి సైదాంతిక, రాజకీయ శిక్షణా తరగతు లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.ఎన్.రసూల్, మునెప్పల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధిపై సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం వల్ల కర్నూలు జిల్లా ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని,ఎన్నికల సమయం లో మాత్రమే నాయకులు జిల్లాను అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి, అధికారం చేపట్టాక, ఇచ్చిన హామీలను ఏమాత్రం పట్టించు కోవడం లేదన్నారు.జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు ల నిర్మాణ పనులను

తక్షణమే పూర్తి చేయాలన్నారు.హంద్రీనీవా ప్రాజెక్ట్ స్థిరీకరణ పనులను చేపట్టి కుడి, ఎడమ కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేసి, వంట పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.హంద్రీనీవా ద్వారా జిల్లాలోని 106 చెరువులకు నీళ్లు నింపాల న్నారు. వేదవతి ప్రాజెక్టు, గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణ పనులను పూర్తి చేసినట్లయితే ఈ ప్రాంత ప్రజలకు సాగు, త్రాగునీరు పుష్కలంగా లభిస్తుందన్నారు. పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు, ఆలూరు, ఆదోని మధ్య ప్రాంతాలలో జింకల పార్కు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో మూతపడ్డ పరిశ్రమలను పునరుద్ధరించి, నూతన పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మంత్రాలయం, దేవరగట్టు ప్రాంతాల ను టూరిజం ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలన్నారు. పార్టీ శ్రేణులు పత్తికొండలో జరిగిన సైద్ధాంతిక, రాజకీయ శిక్షణా తరగతులను స్ఫూర్తిగా తీసుకొని సమరశీల పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, డి.రాజా సాహెబ్, జి.రంగన్న, జగన్నాథం, రామకృష్ణారెడ్డి, అజయ్ బాబు, జిల్లా సమితి సభ్యులు, వివిధ మండలాల కార్యదర్శులు, పట్టణ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: జర్నలిస్టులపై దాడుల జరగకుండా

రక్షణ కల్పించాలని, జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఈ నాగరాజు, శ్రీనివాసులుగౌడ్,కోశాధికారి అంజి, ఐజేయూ నాయకులు కె నాగరాజు,కొండప్పలు కోరారు. బుధవారం ఎస్పీ కృష్ణకాంత్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ, కర్నూలు, కోడుమూరులో జర్నలిస్టులపై దాడులు చేయడమే కాకుండా జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టారని తెలిపారు. పత్రికల్లో వార్తలు రాస్తే దాడుల చేయడం , బెదిరింపులకు పాల్పడటం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి సంఘటనలు ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదమని దాడులు, బెదిరింపులను నివారించాలని కోరారు. దాడులకు పాల్పడిన వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి, కఠినచర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. ఎస్పీని కలిసిన వారిలో ఏబీఎన్ సుంకన్న, ఉసేన్, చంద్రశేఖర్ జర్నలిస్టులు ఉన్నారు.

రైతులకు పంట రుణాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-దేవనకొండ: రైతులకు కొత్త పంట రుణాలు మంజూరు

చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.రామకృష్ణారెడ్డి, రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి యం.జగదీష్,సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఆర్.వెంకటేశ్వరరెడ్డి లు అన్నారు. మండలంలో వేలాదిమంది రైతులు పంటపెట్టుబడులకు అప్పు దొరకక ప్రైవేటు వ్యాపారస్తులను ఆశ్రయించడం జరుగుతుందన్నారు. అధికవడ్డీలు కట్టి ఆర్థికంగా నష్టపోవడంతో రైతులు మరింతగా అప్పుల ఉబిలో చిక్కుకోవడం జరుగుతుందన్నారు.ప్రతి రైతును అదుకోవాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులకు ఉందన్నారు.అప్పు అడిగిన ప్రతి రైతు కు కొత్త పంటరుణము ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. బ్యాంకు నందు ఫీల్‌అఫీసర్‌కి వినతిపత్రం అందజేశారు.నాయకులు వి.నాగేంద్ర,వి.వెంకటేశ్వర్లు,కృష్ణ,రామాంజనేయులు,రాజులుపాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

విశాలాంధ్ర - హొళగుంద : రస్తా విషయంలో జరుగుతున్న

వివాదంపై మాకు న్యాయం చేయాలంటూ బసవరాజ్ ,పార్వతి ,మల్లికార్జున ,ఈరన్న, లక్ష్మన్న ,తాయమ్మ, మారమ్మ ,ఉమాదేవి, లక్ష్మీ ,ఎల్లమ్మలు తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ఆందోళన చేపట్టారు.అధికారులను బయటికి తరిమివేసి కార్యాలయం వాకిళ్లకు తాళాలు వేశారు.ఈ సందర్భంగా బసవరాజు మాట్లాడుతూ రాస్తా విషయంలోమాకు రెవిన్యూ అధికారులు న్యాయం చెయ్యాలని కుటుంబాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు .రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం తగదని ఆరోపించారు .రెవెన్యూ అధికారులు ఇరువర్గాలను సంప్రదించి రాస్తావివాదాన్ని పరిష్కరించాలని కోరారు. .న్యాయం జరిగితే వరకు ఇక్కడ నుండి కదిలిపోమంటూ కూర్చుండిపోయారు.

నూతన రాష్ట్ర ఉపాధ్యాయ పదవి స్వీకరణ

విశాలాంధ్ర -మద్దికేర : రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్ర ప్రదేశ్ మద్దికేర మండల శాఖ పక్షాన నూతనంగా మండల విద్యాశాఖ అధికారి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కే గోపాల్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా తన పదవి బాధ్యతల నిర్వహణలో పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని, మండల స్థాయిలో విద్యా ప్రమాణాల పెరుగుదలకు తోడ్పడుతామనీ తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్. టీ. యు .నాయకులు టీ చంద్రశేఖర్,, ఆంజనేయులు, సీనప్ప, రహమతుల్లా, గౌస్, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మ్యానిఫేస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లండి

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : పాణ్యం నియోజకవర్గం టీడీపి సభ్యులతో సమావేశం అయినా పాణ్యం టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి మరియు నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గౌరు వెంకట్ రెడ్డి , బుధవారం తన స్వగృహంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం మహానాడు లో ప్రకటించిన మినీ మేనిఫెస్టో ని సోషల్ మీడియా వేదికగా ప్రజలలోకి బలంగా తీసుకోని వెళ్లాలని కోరటం జరిగింది. ఈ సమావేశం లో ఐటీడీపి నియోజకవర్గ స్థాయి సభ్యులు మరియు మండల స్థాయి సభ్యులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండల కేంద్రమైన దేవనకొండలో స్టేట్ బ్యాంకు ఏర్పాటు చేయాలని కర్నూలు జిల్లా విజిలెన్సు మానిటరింగ్ కమిటీ మెంబెర్,టెలిఫోన్ అడ్వైసరీ కమిటీ మెంబెర్ , వైస్సార్సీపీ పార్టీ యూత్ లీడర్ కాకర్ల శాంతి కుమార్ స్టేట్ బ్యాంకు రీజినల్ మేనేజర్ సూర్య ప్రకాష్ ను కలసి బుధవారం విన్నవించారు.జిల్లాలో రెండవ పెద్ద మండలం దేవనకొండ అని ఒక నేషనల్ బ్యాంకు లేదని తెలిపారు. 44 గ్రామ ప్రజలు రైతులు, వ్యాపారస్తులు ఉన్న ఏపీజీబీ బ్యాంకుల తప్ప నేషనల్ బ్యాంకు లేవన్నారు. మండలంలో స్టేట్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని కోరారు.

బనవాసి నర్సరీ అభివృద్ధి చేస్తాం

- పిల్లలను బాగా చదివించండి
- ఉపాధి హామీ కూలీలకు సూచన
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : బనవాసి నర్సరీని మరింతగా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు.బుధవారం గోనెగండ్ల మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను, ఎమ్మిగనూరు మండలం బనవాసి సెంట్రల్ నర్సరీనీ,పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాలను, ఘనీకృత వీర్య ఆబోతు కేంద్రాలను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా గోనెగండ్ల మండల కేంద్రంలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలిస్తూ అక్కడ ఉన్న ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ మీరు రోజు ఏ సమయానికి వస్తున్నారు, మీకు త్రాగు నీరు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నారా లేదా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు

పనులకు వస్తున్నామని పనులు చేస్తున్న సమయంలో త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నారని కూలీలు కలెక్టర్ కి వివరించారు. కలెక్టర్ ముఖ్యంగా అక్కడ ఉన్న మహిళ కార్మికులతో మాట్లాడుతూ మీ పిల్లలను బాగా చదివించాలని, చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేయవద్దని వారికి సూచించారు.. రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు తీర్చిదిద్దుతుందని మీ పిల్లలను పాఠశాలలకు పంపించి వారిని బాగా చదివించి వారి యొక్క బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. అనంతరం ఉపాధి కార్మికుల కొరకు ఏర్పాటు చేసిన మెడికల్ కిట్లను పరిశీలించి, ఉపాధి కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డ్వామా పీడీ అమర్నాథ్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.రామచంద్రయ్య పాల్గొన్నారు.

రైతులను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : రైతుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్న ఆర్ఐ పై చర్యలు తీసుకోవాలంటూ బుధవారం పెద్దకడబూరులోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ మాట్లాడుతూ రైతులు భూ సమస్యలతో కార్యాలయానికి వచ్చి పరిష్కారం కోసం ధరఖాస్తులు పెట్టినా వాటిని పరిష్కరించడంలో తాహశీల్దార్, ఆర్ ఐ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. పెద్దకడబూరు గ్రామానికి చెందిన ఐదు మంది రైతులు సర్వేనెంబర్ 409 లో గల దాదాపు 7 ఎకరాల్లో గత 50 సంవత్సరాల నుంచి సాగులో ఉన్నారని తెలిపారు. అయితే ఇప్పుడు కటిక మహ్మద్ తనకు కూడా 409 సర్వేనెంబర్ లో భూమి ఉందంటూ రైతులపై దౌర్జన్యం చేస్తున్నాడన్నారు. అతను గత 40 సంవత్సరాలుగా 410 సర్వేనెంబర్ లో

భూమి సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాము సాగు చేస్తున్న భూమిలోకి వచ్చి గొడవలు చేస్తున్న కటిక మహ్మద్ పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకట స్వామి, రమేష్, లక్ష్మమ్మ, లక్ష్మన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ పాఠశాలలకు వైసీపీ మంగళం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : వైసిపి ప్రభుత్వ హయాంలో ఎడిట్

పాఠశాలలకు మంగళం పాడడం సరైంది కాదని టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జి గుడిసె కృష్ణమ్మ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సూరం భాస్కర్ రెడ్డి విమర్శించారు. గురువారం సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు టిడిపి నేతలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లే మల్లేశప్ప ఎయిడెడ్ కన్నడ పాఠశాల మూసివేతకు సిద్ధమైన సీఎం జగన్ ఇచ్చిన మాట తప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 42 వార్డులకు గాను దాదాపు రెండు లక్షల కుటుంబాలకు మున్సిపల్ హై స్కూల్,ఆర్ఆర్ లేబర్ కాలనీ హై స్కూల్, మసూదియా ఉర్దూ హై స్కూల్, అంబర్పేట్ బాలికల హై స్కూల్,గర్ల్స్ హై స్కూల్, ఆర్సియం హై స్కూల్ మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఎనిమిది ఏడేట్ పాఠశాలను మూత వేయడం ప్రభుత్వ విద్యను కనుమరుగు చేయడమే అజెండగా పెట్టుకుందని అనుమాన వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదువుకోవాల్సిన విద్యార్థులు డ్రాప్ అవుట్ అవుతూ కార్మికులుగా మారుతున్నారని ఇకమీదట పాలకులు మౌనం విడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫక్రుద్దీన్, రామస్వామి,కారుమంచప్ప, షేక్షావలి, రాముడు,శివయ్య స్వామి,సాదిక్ వలి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి సీటు ఇవ్వాలి

విశాలాంధ్ర - మద్దికేర : అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్

ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకోటానికి వచ్చిన ప్రతి విద్యార్థికి సీటు ఇవ్వాలని స్థానిక తాసిల్దార్ ఆఫీస్ ఎందు తాసిల్దార్ లేనందువలన ఆర్ఐ రవికుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు. కవలకుంట్ల అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆధుని మండలంలో ఉన్నటువంటి ఆయా గ్రామాల్లో ఐదవ తరగతి చదును పూర్తిచేసుకుని పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటి నుండి ఆ పాఠశాలలో చేరెందుకు విద్యార్థులు వెళ్లిన అక్కడున్నటువంటి ఉపాధ్యాయులు మా పాఠశాలలో సీట్లు లేవని విద్యార్థులను చేర్చుకోవడం లేదన్నారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లిన సీట్లు ఇవ్వడం లేదు దానివల్ల విద్యార్థులు ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ప్రతి విద్యార్థికి చదువుకోడానికి అవకాశం కల్పించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య సంఘముగా కోరుతున్నాం అన్నారు. లేనిపక్షంలో విద్యార్థులను , విద్యార్థి తల్లిదండ్రులు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు.మండల కార్యదర్శి శ్రీకాంత్ ,ఉపేంద్ర, వేణు, రాజు, పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : విద్యార్థుల చేత బాత్రూమ్లను కడిగించడమే కాకుండా వారికి అన్నం కూడా సరిగా పెట్టకుండా హాస్టల్ విద్యార్థులను వేధిస్తూ పైశాచికత్వ ఆనందాన్ని పొందుతున్న ఎస్సి మేనేజ్మెంట్ కాలేజ్ హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు జి. వెంకటేష్ జి. మునిస్వామిలు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో సంక్షేమ భవన్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిడి. లక్ష్మీదేవి లేని పక్షంలో అక్కడున్న సూపర్డెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు జి.వెంకటేష్ జి.మునిస్వామి లు మాట్లాడుతూ కర్నూల్ నగరంలోని స్థానిక కొత్త బస్టాండ్ మార్కెట్ పక్కన ఉన్న ఎస్సీ మేనేజ్మెంట్ కాలేజ్ హాస్టల్ లో వార్డెన్ ప్రశ్నించిన ప్రతి విద్యార్థి మీద కక్ష సాధింపు చర్యగా రౌడీలు, వీధి గుండాలతో విద్యార్థులను బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. విద్యార్థులు బాత్రూం కడగలేదన్న కారణంగా ఆ విద్యార్థుల రూములకు తాళాలు వేసి వారి సామాన్లు బయటకు వేశిరేశారని, ఇది ఏమని విద్యార్థులు అడిగినందుకు వార్డన్ వెంటనే పోలీస్ 100 కి డయల్ చేసి

పోలీసులు పిలిపించి విద్యార్థుల పైన ఫిర్యాదు చేయడం దారుణం అన్నారు. పోలీసులు కూడా విద్యార్థులను వీధి గుండాల్లాగా కొట్టడం బాధాకరమన్నారు. విద్యార్థులకు ఇచ్చే నిత్యవసర సరుకులు కూడా స్వాహా చేస్తున్నారనీ మండిపడ్డారు. ఇప్పటికైనా విద్యార్థుల పైన పోలీసులతో దాడి చేయించిన వార్డెన్ వెంకటరెడ్డిని సస్పెండ్ చేయాలని లేని పక్షంలో కలెక్టర్ సృజన మేడంకి డిడి లక్ష్మీదేవి పైన ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి ఎస్. విజయ్ కుమార్ ,నగర నాయకులువిజయ్, ప్రసాదు, మధు ,అశోకు ,విద్యార్థులు కిషోర్, కృష్ణ ,వినయ్ ,రాజేష్ తదితర హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

భార్య హత్య కేసులో భర్త కు జీవితకాల శిక్ష

విశాలాంధ్ర - చిప్పగిరి : 2021 జూన్ మాసం 3 న జరిగిన

భార్యను హత్య చేసిన కేసు లో భర్తకు ఆదోని అడిషనల్ జుడీసీఎల్ కోర్టు జడ్జి సుధా బుధవారం జీవితకాల శిక్ష విధించినట్లు తీర్పును వెల్లడించారు. ఈ సందర్భంగా చిప్పగిరి ఎస్ఐ మల్లికార్జున పాత్రికేయులు తో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల పరిధిలోని దేగల హాల్ గ్రామానికి చెందిన దెయ్యాల వెంకటస్వామి అలియాస్ దయ్యాల వెంకటేష్ మద్యం తాగినందుకు డబ్బులు ఇవ్వలేదని భార్య దెయ్యాల హైమావతి(32)పై 2021 సంవత్సరంలో జూన్ నెల 3న తెల్లవారుజామున నిద్రిస్తున్న సమయంలో రోకలి బండతో బలంగా కుడివైపున బాదడంతో తీవ్ర రక్తస్రావడంతో అక్కడకక్కడే హైమావతి మృతి చెందడం జరిగిందని, దీంతో హైమావతి తండ్రి అయిన బోయలాలప్ప అలియాస్ లాల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ ఈశ్వరయ్య చిప్పగిరి పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 85 /2021 యు/ఎస్ .498ఎ, 302 ఐపిసి.ఎస్సీ 45/2022కేసు లో బుధవారం ఆదోని ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ కోర్టు జడ్జి పీజే సుధా మావతి హత్య కేసులో ముద్దాయిగా ఉన్న దెయ్యాల వెంకటస్వామి అలియాస్ వెంకటేసుకు జీవితకాల శిక్ష విధించినట్లు ఆయన తెలియజేశారు. కర్నూలు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ చిప్పగిరి ఎస్సై మల్లికార్జున తోపాటు కోర్ట్ కానిస్టేబుల్ భాస్కర్ పనితీరులో మంచి ప్రతిభ కనబరిచినందుకు అభినందనలు తెలియజేశారు.

గొర్రెల మేతగా పత్తిపంట

విశాలాంధ్ర-దేవనకొండ : వాతావరణం అనుకులించకపోవడంతో

ముందుగా సాగు చేసిన పత్తి పంటను గొర్రెలను మేపేందుకు వదిలాడు రైతు శేకన్న .దేవనకొండ కు చెందిన రైతు శేఖన్న మే మొదటి వారంలో పత్తిపంటను సాగు చేశాడు.ఏండలు భారీగా వుండటంతో మొక్క అనుకుంనంతగా ఏపుగా పెరగలేదు ఎర్రబారి పోయింది.దాదాపు మూడు ఎకరాలు సాగు చేస్తే దాదాపు రూ.90 వేల దాకా నష్టం వాటిల్లిన్నట్లు అవేధన చెందాడు.గత ఏడాది ఇదే మాదిరిగా సాగు చేస్తే పంట ఘననీయంగా వచ్చిన్నట్లు దాంతో అదే మాదిరిగానే సాగు చేస్తే ఈఏడాది ఆదిలోనే నష్టంతో ప్రారంభమయిన్నట్లు రైతు దిగాలు చెందాడు.

సెయింట్ జోసెఫ్ గుర్తింపు ను రద్దు చేయండి

విశాలాంధ్ర - పత్తికొండ : పట్టణంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల

గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్ డిమాండ్ చేశారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎంఈఓ మస్తాన్ వలి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెయింట్ జోసెఫ్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలలో చదివే విద్యార్థు లు వేరే పాఠశాలలకు వెళ్లేందుకు యాజమాన్యం టీసీలు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి నజీర్, మండల సహాయ కార్యదర్శులు నరేంద్ర, గౌస్ పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలోని రైతు భరోసా కేంద్రం నందు బుధవారం వీఆర్వో తిప్పన్న, వీపీఏ పవన్ కుమార్ ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ ఇర్ఫాన్ దేశాయ్ చేతుల మీదుగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు వరంలాంటిదని అన్నారు. గుర్తింపు కార్డులు అందజేసి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకొంటుందని, వాటి ద్వారా రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : దైనందిన జీవితంలో యోగ సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందుతారని ప్రముఖ యోగా గురువు ఉమా దేవి అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా నగరంలోని సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ డాక్టర్ కె శాంత ఆధ్వర్యంలో విద్యార్థులచేత యోగాసనాలు, ధ్యానం, ప్రాణాయామం, ఆసనాలు వేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రోజు మనం చేయవలసిన ఆసనాలు వాటి ప్రాముఖ్యతను, ప్రయోజనాలను వివరించారు.విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తొలగించేందుకు యోగా ఉపయోగపడుతుందని ప్రిన్సిపాల్ సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారులు డి వెంకటేశ్వర్లు, ఎ మల్లికార్జున, ఎన్ఎస్ఎస్ కమిటీ స్వాతి కళ్యాణి,విద్యార్థినులు, పాల్గొన్నారు.

కర్నూల్ బళ్లారి చౌరస్తా: నగరంలోని ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీస్ భవన గ్రౌండ్ ఫ్లోర్ నందు బుధవారం యోగా దినోత్సవ సందర్భంగా ఉచిత వైద్య శిబిరమును ఎల్ఐసి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ మహమ్మద్ ఇసాక్ సార్ మరియు జే హెచ్ సతీష్ సార్ ఆధ్వర్యంలో నిర్వహించినారు .ఈ కార్యక్రమానికి యోగా గురువు ఎస్వీఎస్ రాజు మరియు కర్నూల్ కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ అన్నపూర్ణ మేడం హాజరైనారు. యోగా గురువు ఎస్వీఎస్ రాజు ,ఎల్ఐసి ఉద్యోగులు మరియు ఏజెంట్లు చే ఒక గంట యోగా చేయించారు .తదనంతరం కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ అన్నపూర్ణ మేడం దాదాపు 200 మంది ఎల్ఐసి ఉద్యోగులు, ఏజెంట్లు కి షుగరు ,బిపి, ఈసిజి,పరీక్షలు చేయించినారు. ఎల్ఐసి ఉద్యోగులు ఏజెంట్లు పాల్గొన్నారు.

కర్నూల్ లీగల్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అశోక మహిళా కళాశాలలో విద్యార్థినులకు యోగా గురించి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా యోగా గురువు మల్లికార్జున రావు మాట్లాడుతూ "యోగా అనేది ఒకరోజు ప్రక్రియ కాదు ప్రతిరోజు చేయవలసిన పని అని, యోగా జీవన విధానంలో భాగం కావాలని" అన్నారు దీనితో పాటు కొన్ని యోగా ఆసనాలు, సూర్య నమస్కారాలు చేయించారు. ఇందులో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వలి బాబు మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అబ్దుల్ రజాక్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రమణ మూర్తి ,ప్రశాంతి,జయలక్ష్మి, కళాశాల సిబ్బంది,విద్యార్థినిలు పాల్గొన్నారు.